క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నల్లగొండ పట్టణంలోని 11కేవీ గొల్లగూడ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు, బీటీఎస్, దుర్గాకాలనీ, కలెక్టరేట్, ఫారెస్టు ఆఫీస్ రోడ్డు, శివాలయం, డైట్ సమీప కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ప్రజలు సహకరించాలని కోరారు.

ఎంపీఓగా పర్వేజ్ బాధ్యతల స్వీకరణ



మునుగోడు: మండల పంచాయతీ అధికారిగా మహ్మద్ అత్తర్ పర్వేజ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎంపీఓ స్వరూపరాణి కట్టంగూరు మండలానికి బదిలీ అయ్యారు. డీపీఓ కార్యాలయంలో పనిచేస్తున్న పర్వేజ్ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీడీఓ ఈ.విజయభాస్కర్, పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికి సన్మానించారు.

నేత్రాల సేకరణ

చిట్యాల: పట్టణానికి చెందిన డోనూరి బుచ్చిరెడ్డి(75) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలిసిన చిట్యాల లయన్స్ క్లబ్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి నేత్రదానంపై అవగాహన కల్పించారు. అనంతరం మృతుడు బుచ్చిరెడ్డి నేత్రాలను వైద్యుల సహకారంతో సేకరించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి రేగుల గడ్డ నర్సింహాగౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, సభ్యులు వరకాంతం భాస్కర్‌రెడ్డి, జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, మృతుడి కుటుంబ సభ్యులు డోనూరి జితేందర్‌రెడ్డి, పావని, విజయ నర్సింహారెడ్డి, పూజితరెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ చిట్యాల పట్టణ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా జిట్ట స్వామి, ఉపాధ్యక్షుడిగా గంగారపు గణేశ్‌లతో మరికొందరు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. యూనియన్ మాజీ అధ్యక్షుడు కుక్కల ముత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గండమల్ల శంకర్, మునుకుంట్ల శ్రీను, జిట్ట సైదులు, చింత సురేష్, మహేష్, బారాల వెంకన్న, ఆగు అశోక్, ఐతరాజు గోపాల్ పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకుడు

కనగల్: మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. ఉదయం అర్చకులు అమ్మవారికి విశేషాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయంలో కుంకుమ అభిషేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి చీర, సారె, బోనాలు పెట్టి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ అంబటి నాగిరెడ్డి, చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉపేందర్

నల్లగొండ: జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎనగందుల ఉపేందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు డీఐఈఓ దస్రునాయక్, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో షీబా, సుధారాణి, లక్ష్మీ, రఘు, యాదగిరి, సునీల్‌కుమార్ రెడ్డి, జ్యోతి, గీత పాల్గొన్నారు.

బీసీ సంఘం యూత్ అధ్యక్షుడిగా నాంపల్లి సతీష్

నాంపల్లి: బీసీ సంఘం యూత్ అధ్యక్షుడిగా నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి సతీష్ నియమితులయ్యారు. ఈమేరకు సతీష్‌కు మంగళవారం బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, వేణు, కామిశెట్టి శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

శాలిగౌరారం : పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం పెంపొందుతుందని మండల వైద్యాధికారి సూర్యశిల్ప అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పౌష్టికాహార దాత గుండు పరమేశ్‌ను వైద్యాధికారి సూర్యశిల్ప అభినందిచారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు దునక వెంకన్న, గుండు పరమేశ్, రాపాక రాజు, వడ్లకొండ భిక్షం, బట్ట సైదులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సర్కారు స్కూళ్లకు పెరిగిన ఆదరణ



చందంపల్లి పాఠశాలలో యోగా డేలో పాల్గొన్న విద్యార్థులు (ఫైల్)



పాలెం పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

- ముందస్తు బడిబాట నిర్వహించిన ఉపాధ్యాయులు
- విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- నకిరేకల్ నియోజకవర్గంలో ఈ విద్యాసంవత్సరం 2100 మందికి పైనే ప్రవేశాలు

నకిరేకల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్యపై క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు విస్తృతంగా ప్రచారం నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. రాష్ట్రంలో ముందుస్తు బడి బాట నిర్వహించిన మండలంగా నకిరేకల్ గుర్తింపు పొందింది. విద్యార్థుల సంఖ్యను పెంచడంలో జిల్లాలోనే నకిరేకల్ మండలం మూడో స్థానంలో నిలిచింది.

20 శాతం పెరిగిన విద్యార్థుల సంఖ్య

నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి, నార్కట్‌పల్లి, చిట్యాల, రామన్నపేట మండలాల్లో మొత్తం ప్రాథమిక పాఠశాలలు-142, ప్రాథమికోన్నత పాఠశాలలు-22, జెడ్పీ హైస్కూళ్లు -62 ఉన్నాయి. వీటిలో మొత్తం 14 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. నకిరేకల్ మండలం చందంపల్లి, పాలెం గ్రామాల్లో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలతోపాటు మిగతా పాఠశాలల్లో కూడా వేసవిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై ఉపాధ్యాయులు నమ్మకం కలిగేలా చేశారు. గత ఏడాది విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరం 20 శాతం విద్యార్థులు పెరిగారు. నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు ఈ విద్యాసంత్సరంలో కొత్తగా 2100 మంది చేరినట్లు విద్యా శాఖ లెక్కలు చెబుతున్నాయి.

సాయంత్రం 5 వరకు బడిలోనే..

గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు పనులకు వెళ్తారు. వారు పనులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి సాయంత్రం అవుతుంది. ప్రభుత్వ బడి అయితే సాయంత్రం 4 గంటలకు వదిలేస్తారు. అదే ప్రైవేటు బడి అయితే స్కూల్ బస్ వచ్చేసరికి 5 గంటలు అవుతుందని తల్లిదండ్రులు బడిబాటలో ఉపాధ్యాయులకు తెలిపారు. దీంతో నకిరేకల్ మండలంలోని చందంపల్లి, పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలతోపాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 8.30 గంటలకే బడులు తెరిచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులను నిర్వహిస్తున్నారు. వీరి ప్రయత్నాల ఫలితంగా చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గత ఏడాదిలో 16 ఉండగా ఈ విద్యాసంత్సరం విద్యార్థుల సంఖ్య 69కి చేరింది. ఇక పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో గత ఏడాది 36 ఉండగా నేడు 62 మంది విద్యార్థులు నమోదయ్యారు.

సెలవు రోజు కూడా వస్తున్నాం



గత ఏప్రిల్ నాటికి 16 మంది విద్యార్థులు ఉన్న మా పాఠశాలలో నేడు 69 మందితో కళకళలాడుతోంది. చందంపల్లి గ్రామం మొత్తం కేవలం 11 మంది విద్యార్థులు మాత్రమే ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్నారు. వేసవిలో కూడా క్లాసులు తీసుకున్నాం. ఆదివారం సెలవు రోజు కూడా పాఠశాలకు వస్తున్నాం. – కనుకుంట్ల నవీన్‌రెడ్డి, హెచ్‌ఎం, ప్రాథమికోన్నత పాఠశాల, చందంపల్లి

బడిని నిలబెట్టాల్సింది ఊరి ప్రజలే



గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేసి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చేశాం. బాలవిజ్ఞాన వినోదిని పేరుతో వేసవి శిబిరం నిర్వహించాం. గత ఏప్రిల్‌లో 36 మంది ఉండగా నేడు 62 అడ్మిషన్లతో బడి సాగుతోంది. మన ఊరి బడిని కాపాడుకుని నిలబెట్టాల్సిన బాధ్యత ఊరి ప్రజలే తీసుకోవాలి. – తాటిపాముల నర్సింహమూర్తి, పాలెం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు

పనులు సకాలంలో పూర్తిచేయాలి



శాలిగౌరారం: అధికారులకు సూచనలు ఇస్తున్న స్పెషల్ కలెక్టర్ సీతారామారావు

శాలిగౌరారం: భవిత కేంద్రంలో పనులను సకాలంలో పూర్తిచేయాలని స్పెషల్ కలెక్టర్ (ఏఎమ్మార్పీ) సీతారామారావు అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రంలో కొనసాగుతున్న భవిత కేంద్రంతోపాటూ స్థానిక కేజీబీవీని మంగళవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను, విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఆట వస్తువులను పరిశీలించారు. అనంతరం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయనవెంట తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంఈఓ సైదులు, ఏఈ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

భవిత కేంద్రం పనుల పరిశీలన

చండూరు : పట్టణంలోని హైస్కూల్ ఆవరణలో భవిత కేంద్రం పనులను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం భవిత కేంద్రంలో విద్యార్థులు ఉపయోగించే ఆట వస్తువులు, ఇతర సామగ్రిని పరిశీలించారు. ఇంకా మెటీరియల్ కావాల్సి ఉండగా ముందుగానే తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ఎంఈఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల ఆలస్యంపై సంబంధిత ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేసి, దగ్గరుండి పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీదేవి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నిర్మల ఉన్నారు.

కొనసాగుతున్న భూ నిర్వాసితుల దీక్ష



నిర్వాసితులతో మాట్లాడుతున్న తహసీల్దార్

మర్రిగూడ: తమకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చర్లగూడెం భూ నిర్వాసితులు చేస్తున్న దీక్ష మంగళవారం రెండోరోజు కొనసాగింది. విషయం తెలుసుకున్న చండూరు ఆర్డీఓ వి.శ్రీదేవి నిర్వాసితులతో మాట్లాడారు. నాలుగు నెలల్లో చింతపల్లి మండలం వర్కాల గ్రామంలో ఇంటి స్థలాలు అందిస్తామని తెలిపినప్పటికీ నిర్వాసితులు ఒప్పుకోలేదు. అనంతరం ఆర్డీఓ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 14లోపు పరిష్కరించాలని ఆదేశించారు. తదుపరి తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు నిర్వాసితుల వద్దకు వెళ్లి మాట్లాడారు. వర్కాలలోని సర్వే నెం.375లో 35 ఎకరాల భూమిని గుర్తించామని, ఈ నెల 19లోపు సర్వే పూర్తి చేసి భూసేకరణ ప్రాథమిక నోటిఫికేషన్ కోసం కలెక్టర్, దేవరకొండ ఆర్డీఓకు ప్రతిపాదనలు సమర్పిస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ భూ నిర్వాసితులు దీక్షను కొనసాగించారు. కార్యక్రమంలో ఈఈ రాములునాయక్, నిర్వాసితులు వల్లపు కేశవులు, ఎరుకలి యాదయ్య, భాస్కర్, నిరంజన్, నరసింహ, సుగుణమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం



వసతి గృహంలో భోజనం పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్

గట్టుప్పల్ : వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్ అధికారులను హెచ్చరించారు. ఎంపీడీఓ మాధవరెడ్డితో కలిసి మంగళవారం గట్టుప్పల్‌లోని ఎస్టీ వసతి గృహం, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు.

విరివిగా మొక్కలు నాటాలి

వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాలు త్వరగా మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవరెడ్డి, ఎంఈఓ అమృతాదేవి, వార్డెన్ వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి షఫి పాల్గొన్నారు.

అమరేందర్‌రెడ్డికి సన్మానం

రామగిరి(నల్లగొండ): న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గోలి అమరేందర్‌రెడ్డి బెర్లింగ్టన్ స్టేట్స్ యూనివర్సిటీ నుంచి సోషల్ వర్క్‌లో డాక్టరేట్ పొందినందుకు నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, జనరల్ సెక్రెటరీ మంద నగేష్, న్యాయవాదులు నేతి రఘుపతి, కంచనపల్లి జవహర్‌లాల్, గుండె వెంకటేశ్వర్లు, కేవీ.ప్రసాద్, అనంతల శంకర్, జి.వెంకటరమణారెడ్డి, జెనిగల రాములు, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'మున్సిపల్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది'

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మున్సిపాలిటీ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని మున్సిపల్ ఉద్యోగి నయీముద్దీన్ ఆరోపించారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రధాన బాధ్యతలు అప్పగించి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. రెగ్యులర్ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తూ వేధిస్తున్నారని అన్నారు. కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

నకిరేకల్: విజ్ఞాన రంగాన్ని కృత్రిమ మేధస్సు కొత్త పుంతలు తొక్కిస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు మార్కులు, గ్రేడ్‌లతోనే సరిపెట్టుకోకుండా ఆధునాతన డిజిటల్ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య సూచించారు. నకిరేకల్ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవంలో ఆయన మాట్లాడారు. అనంతరం రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ థింకింగ్, మేకింగ్ స్కిల్స్‌పై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సెల్ కన్వీనర్ ఎం.శ్రీనివాసాచారి, వైస్ ప్రిన్సిపాల్ నాగు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, హరిత, మధుసూదన్‌రెడ్డి, శంకర్, నర్సింహాచారి, శ్రీను, ఉపేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

సేవాభావంతో పనిచేస్తే ప్రజల్లో గుర్తింపు



మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

గట్టుప్పల్ : సేవా భావంతో పనిచేస్తే గుర్తింపు వచ్చి ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలుస్తారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గట్టుప్పల మండలంలోని తేరట్‌పల్లి మార్కండేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన రఘునందన స్వాములవారి 40వ ఆరాధన ఉత్సవాల్లో శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ పీఠాధిపతులు దయానందగిరి స్వామివారి మంత్రోచ్చారణతో విష్ణు సహస్రనామ జ్ఞానయజ్ఞం, గీతా పారాయణం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు నోట్ బుక్స్, మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. శివానంద స్వామి, పాల పవన్‌శర్మ, కమిటీ చైర్మన్ తేలుకుంట్ల లక్ష్మయ్య, శివ కేశవ ఆలయ చైర్మన్ వర్కాల యాదగిరి, సత్యనారాయణ, యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, వెంకటరమణరెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు వెంకటేశం, కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది

రామగిరి(నల్లగొండ): జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ ఎండీ.అబ్దుల్ హఫీజ్‌ఖాన్‌ను జిల్లా గ్రంథాలయ సిబ్బంది మంగళవారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ, నర్సింహారెడ్డి, కట్టా నాగయ్య, నిర్మలాదేవి, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆందోళన

చిట్యాల: పట్టణంలోని పదో వార్డులో లోఓల్టేజీ సమస్యను నివారించేందుకు 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ వార్డు ప్రజలు బీజేపీ నాయకుడు చికిలంమెట్ల అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కన్నెబోయిన మహాలింగం, కందాటి చంద్రారెడ్డి, వార్డు ప్రజలు లక్ష్మీనర్సింహస్వామి, మల్ల య్య, కొత్తకొండ శోభ, ఎర్ర రాధిక, పురం పార్వతమ్మ, నర్సింహ, సత్తయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

పీఆర్‌సీ ప్రకటించాలి

నల్లగొండ టూటౌన్ : పీఆర్‌సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట పెన్షనర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డీఆర్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులతో క్యాష్‌లెస్ వైద్యం అందించాలని కోరారు. అనంతరం ఏఓ మోతీలాల్‌కు వినతి పత్రం అందజేశారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి ఎండీ.అబ్దుల్‌ఖాదర్, డివిజన్ కార్యదర్శి గుండాల భిక్షమయ్య, కె.రాఫేల్, వెంకటేశం, మదనయ్య, అంజయ్య, దేవచిత్తం పాల్గొన్నారు.

కబ్జాకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

తిప్పర్తి : సిలార్‌మియాగూడెం గ్రామ పరిధిలో చొల్లేటి రమేష్‌కు చెందిన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు అధికారులను కోరారు. మంగళవారం సిలార్‌మియాగూడెంలో ఆయన మాట్లాడారు. సిలార్‌మియాగూడెం పరిధిలో నల్లగొండకు చెందిన చొల్లేటి రమేష్ 18 సంవత్సరాల క్రితం 3 ఎకరాల 18 గుంటల భూమి కొనుగోలు చేశాడని తెలిపారు. అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ పోలీస్ అధికారి సోమవారం కొందరు వ్యక్తులతో కలిసి భూ కబ్జాకు ప్రయత్నించాడని ఆరోపించారు. కంది సూర్యనారాయణ కాసోజు విశ్వనాథం, కేశబోయిన శంకర్, సీతారాములు, కర్నాటి యాదగిరి, సతీష్, సాయిబాబా, లచ్చిరెడ్డి, పాపయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

• గోరింటాకు వేడుక



నకిరేకల్‌లో గోరింటాకు వేడుకలో పాల్గొన్న మహిళలు

నకిరేకల్ : వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని శ్రీకనకదుర్గ ఆలయంలో ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఆలయ చైర్‌పర్సన్ బ్రహ్మదేవర పద్మావతి, క్లబ్ అధ్యక్షురాలు కందగట్ల శ్వేత, శైలజ, రేపాల పరిమళ, విజయలక్ష్మి, బచ్చు శ్రీదేవి, హైమావతి, ఉప్పల శోభ, సోమ మంగమ్మ, కందగట్ల భాగ్యలక్ష్మి, ఉప్పల పద్మ, తాటికొండ నిర్మల, కండె అరుణ, గుండా పద్మ, దేవరశెట్టి స్వాతి, పద్మ, కవిత, బొబ్బలి సరిత, మిర్యాల రజిత, సకినాల ఉమా, వీర్లపాటి అలివేలు, సుజాత, అరుణ పాల్గొన్నారు. అదేవిధంగా చందుపట్ల గ్రామంలోని రామాలయంలో మహిళలు గోరింటాకు వేడుక నిర్వహించుకున్నారు.



చందుపట్లలో వేడుకలో పాల్గొన్న మహిళలు

వైశ్య రణభేరిని విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

రామగిరి(నల్లగొండ) : హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆగస్టు 3వ తేదీన నిర్వహించే వైశ్య రాజకీయ రణబేరి సభను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ కోరారు. మంగళవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం భవనంలో రణభేరి పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం కాపాడుకోవడం కోసం వైశ్యులు ముందుకురావాలన్నారు. వైశ్యుల జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినదీ కార్యక్రమంలో కోటగిరి దైవాధీనం, బుక్కా ఈశ్వరయ్య, నాంపల్లి భాగ్యలక్ష్మి, నాళ్ల వెంకటేశ్వర్లు, యామ మురళి, రేపాల భద్రాద్రిరాములు, ఓరుగంటి పరమేశ, నల్లగొండ శ్రీనివాస్, వీరెల్లి సతీష్, చాణిక్య, కొత్తమాసు ప్రభాకర్, ఉప్పల కోటయ్య, బికుమల్ల రవీందర్, జానయ్య, కాసంశేకర్, సోమ చంద్రశేఖర్, కాసం శోభారాణి, తల్లం గిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, టై, బెల్టుల పంపిణీ



చిట్యాల: వనిపాకలలో స్కూల్ బ్యాగులతో విద్యార్థులు

చండూరు : మండలంలోని బంగారిగడ్డ ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో ఎంఈఓ సుధాకర్‌రెడ్డి విద్యార్థులకు మంగళవారం టై, బెల్టులు, బ్యాడ్జీలు, ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాదగోని వెంకటేశంగౌడ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన బానాల యుగంధర్‌రెడ్డి రూ.12 వేలు, పాఠశాల పూర్వ విద్యార్థి ఇచ్చిన రూ.12 వేలతో విద్యార్థులకు టై, బెల్టులు, అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, నాగమణి, యాదగిరి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల అందజేత

చిట్యాల: పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు, అదేవిధంగా వనిపాకల జెడ్పీహెచ్‌ఎస్‌లోని 50 మంది విద్యార్థులకు చిట్యాలలోని లోయోలా స్కూల్ 2007-08 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు మంగళవారం స్కూల్ బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సయ్యద్ ఇమ్రాన్, ఏనుగు రామకృష్ణారెడ్డి, బోయ సురేష్, బొప్పని లవకుమార్, యాస రాజశేఖర్‌రెడ్డి, మిడిదొడ్డి కరుణాకర్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: అక్కినేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం బెక్కంటి గణేశ్ తన పుట్టిన రోజు సందర్భంగా టై, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈదయ్య, ఎస్.వెంకటేశం, అక్కినపల్లి సత్తయ్య, మిడిదొడ్డి లింగస్వామిలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

మునుగోడు: మండలంలోని గూడపూర్, కొంపల్లి, కోతులారం పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ ఉమ్మడి నల్లగొండ మాజీ అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ సభ్యత్వాలు అందజేశారు. యూనియన్ మండల అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్‌పాష, ప్రధాన కార్యదర్శి మేకల అన్నపురెడ్డి, వెంకటనారాయణ, వెంకన్న గౌడ్, రవీందర్, కళావతి, సునిత, సత్తయ్య, శేఖర్, శ్రీనివాస్, నర్సింహ పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న నారాయణ్ అమిత్

నల్లగొండ టూటౌన్ : మున్సిపల్ ఉద్యోగులంతా బాధ్యతగా పనిచేసి ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. మంగళవారం నీలగిరి మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాలను ఆయన తనిఖీ చేశారు. ఆయా విభాగాల్లో ఉద్యోగులతో మాట్లాడి రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఇతర సిబ్బంది ఉన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థినులు

చండూరు : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా చండూరు కస్తూరిబా పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది మంగళవారం కస్తూరిబా పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ అరవింద్, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో తనిఖీలు



కేజీబీవీలో భోజనాన్ని పరిశీలిస్తున్న జీసీడీఓ అరుంధతి

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల హాస్టల్‌లో భోజనాన్ని జీసీడీఓ అరుంధతి మంగళవారం పరిశీలించారు. ఈ హాస్టల్‌లో సోమవారం 18 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంతో 'ఆదర్శ హాస్టల్‌లో 18 మంది విద్యార్థులకు అస్వస్థత' శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన డీఈఓ భిక్షపతి ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం ఆదర్శ పాఠశాల హాస్టల్‌తో పాటు కేజీబీవీలో భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జీసీడీఓ అరుంధతి మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్లకు సూచించారు. మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చిన మునయ్య, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ ఆదర్శ హాస్టల్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి, ఎస్ఓ జ్యోతి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

'జగదీశ్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు సీఎంకు లేదు'

నల్లగొండ టూటౌన్: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున అన్నారు. నల్లగొండలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను సీఎం మోసం చేశారన్నారు. ఈ సమావేశంలో శంకర్ యాదవ్, సురేష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లింగస్వామి, సైదులు, శివకుమార్ పాల్గొన్నారు.